ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 03.04.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ ముఖ చిత్రాన్ని మార్చి వేసే కీలకమైన లోక్‌సభ ఎన్నికలకు ఈనెల 6వ తేది తుక్కుగూడ జన జాతర సభ ద్వారా ప్రచారం ప్రారంభించనున్నామని, ముఖ్యమంత్రి, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలిపారు.
2. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తనపై వచ్చిన ఆరోపణలలో ఏమాత్రం వాస్తవం లేదని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు స్పష్టం చేశారు. మంత్రి కొండా సురేఖా, శాసనసభ్యుడు యెన్నం శ్రీనివాసరెడ్డి, పార్టీ నాయకుడు కేక మహేందర్ రెడ్డిలకు లీగల్ నోటీసులు పంపారు.
3. రాష్ట్రంలో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చే అవకాశం ఉన్న దృష్ట్యా జూలై చివరి వరకు పరిస్థితిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వం సీనియర్ ఐఏఎస్ అధికారులను నియమించింది.
4. శాసనసభ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని అనుసరించి రైతులకు 2 లక్షల రూపాయల రుణాన్ని తక్షణం రద్దు చేయాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీష్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**PHONE TAPPING:**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తనపై వచ్చిన ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు స్పష్టం చేశారు. ఈరోజు హైదరాబాద్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే 2004 సంవత్సరం నుంచి ఈ విషయంలో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బి. శివధర్ రెడ్డి, మాజీ డిజిపి ఎం. మహేందర్ రెడ్డి, ఇప్పటి డిజిపి రవిగుప్తా అప్పుడు కూడా అధికారులుగా ఉన్నారని,

వారు బాధ్యులు కారా అని రామారావు ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు నిజమైతే మొట్టమొదట మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన ఆరోపణలకు ముందుగా సమాధానం చెప్పాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. ఎవరి ఫోన్లను ట్యాప్ చేశారో, ఎవరు చేశారో స్పష్టం చేయాలని కూడా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**SDP**
**DEFAMATION:**

కాగా, ఫోన్ ట్యాపింగ్ విషయంలో తనపై తప్పుడు ఆరోపణలు చేశారంటూ మంత్రి కొండా సురేఖ, శాసనసభ్యుడు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు కేకే మహేందర్ రెడ్డి లకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు లీగల్ నోటీసులు పంపారు. కొన్ని వార్తా సంస్థలకు, యూట్యూబ్ ఛానెళ్లకు కూడా నోటీసులు ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తనకేమీ సంబంధం లేకపోయినా తన పరువుకు భంగం కలిగేలా చేసిన తప్పుడు ఆరోపణలపై వారంలోగా క్షమాపణ చెప్పాలని... లేకపోతే పరువు నష్టం దావా వేస్తానని నోటీసులో ఆయన పేర్కొన్నారు.

**PN**

**KTR:**

రాష్ట్రంలో తాగు, సాగు నీటి కొరతకు కాంగ్రెస్ ప్రభుత్వానిదే పూర్తి బాధ్యతని బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ఆరోపించారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో ఉచితంగా ట్యాంకర్లు సరఫరా చేయాలని, జారీ చేసిన నీటి బిల్లులను ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పంటలు ఎండిపోయి ఆత్మహత్య చేసుకున్న 218 మంది రైతుల కుటుంబాలకు 25 లక్షల రూపాయల చొప్పున పరిహారం అందజేయాలని కూడా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు హైదరాబాద్ తెలంగాణ భవన్ లో తారక రామారావు విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత వల్లే కృత్రిమ అనావృష్టి పరిస్థితి నెలకొందని అన్నారు.

**SHANKAR**
**WATER:**

రాష్ట్రంలో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చే అవకాశం ఉన్న దృష్ట్యా జూలై చివరి వరకు పరిస్థితిని పరిశీలిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు తగిన సరఫరా జరిగే విధంగా చర్యలు పర్యవేక్షించేందుకు ప్రభుత్వం సీనియర్ ఐఏఎస్ అధికారులను నియమించింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన జిల్లాలను తక్షణం సందర్శించి జిల్లా కలెక్టర్లు, ఇతర రాష్ట్ర స్థాయి శాఖల సమన్వయంతో తాగునీటి సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ కాలంలో సెలవులు కోరవద్దని కూడా సూచించారు.

**PN**

రేవంత్ రెడ్డి

దేశ ముఖ చిత్రాన్ని మార్చి వేసే కీలకమైన లోక్‌సభ ఎన్నికలకు తెలంగాణ నుంచే ప్రచారం ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ యించినట్లు టిపిసిసి అధ్యక్షుడు, రేవంత్ రెడ్డి తెలిపారు. ఈనెల 6వ తేదీన తుక్కుగూడలో జనజాతర పేరిట నిర్వహించే భారీ బహిరంగ సభలో మేనిఫెస్టోతో పాటు తాము అధికారంలోకి వస్తే అమలు చేయనున్న అయిదు గ్యారంటీలను కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ప్రకటించనుం దని తెలిపారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన గ్యారంటీల్లో ముఖ్యమైనవి నెరవేర్చడం వల్ల రాష్ట్రంలోని మహిళలు, యువత, రైతులతో పాటు అన్ని వర్గాల్లో రాష్ట్ర ప్రభుత్వంపై సానుకూల స్పందన వ్యక్తమవుతోందని ఆయన చెప్పారు. రేవంత్ రెడ్డి తుక్కుగూడ జన జాతర సభ ప్రాంగణాన్ని సందర్శించి సభ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఎస్డిపి

శ్రీధర్ బాబు

బిఆర్ఎస్ ప్రభుత్వ అధికారంలో ఉన్నప్పుడు వర్షాభావ పరిస్థితులు ఉంటే ఇప్పుడు ఆ పార్టీ వారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిందించడం హాస్యాస్పదమని ఐటి శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు అన్నారు. ఈరోజు హైదరాబాద్ గాంధిభవన్లో విలేకరులతో మాట్లాడుతూ... గత ప్రభుత్వానికి నీటి సరఫరా ప్రణాళిక లేదని, చంద్రశేఖరరావు హయాంలో ప్రతి రైతుకు అన్యాయం జరిగిందని

అన్నారు. తమ ప్రభుత్వం ధా న్యం కొనుగోలు కోసం ఐకెపి సెంటర్లను ఏర్పాటు చేసి ప్రతి గింజను కొంటున్నదని శ్రీధర్ బాబు చెప్పారు.

ఎస్డీపి

**KISHAN:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ మూడోసారి ప్రధానమంత్రి కావాలని దేశ ప్రజలు కోరుకుంటున్నట్లు కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని ముషీరాబాద్ లో ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ... మోదీ ప్రభుత్వ కాలంలో పేదరికం గణనీయంగా తగ్గిందని అన్నారు. కోవిడ్-19 మహమ్మారి నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకున్నాయని కిషన్ రెడ్డి తెలిపారు. ఉగ్రవాదాన్ని అణిచివేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని, జమ్మూ కాశ్మీర్ లో 370 అధికరణ రద్దు వల్ల ఆ ప్రాంతంలో సుస్థిరత ఏర్పడిందని వివరించారు.

**PN**

**LETTER:**

శాసనసభ ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీని అనుసరించి రైతులకు 2 లక్షల రూపాయల రుణాన్ని తక్షణం రద్దు చేయాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు హరీష్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు బ్యాంకులకు వెళ్లి 2 లక్షల రూపాయలు రుణం తీసుకొమ్మని వాటిని తాము అధికారంలోకి రాగానే రద్దు చేస్తామని పిసిసి అధ్యక్షుడిగా చేసిన ప్రకటనను హరీష్ రావు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలైనా రుణమాఫి జరగలేదని, బ్యాంకులు రైతులకు రుణాల గురించి నోటీసులు ఇస్తున్నాయని తెలిపారు.

**PN**

ప్రవీణ్ కుమార్

పార్లమెంట్ లో బహుజనుల తరుపున పోరాడతానని నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈరోజు వనపర్తిలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశా నికి

ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ... సామాజిక న్యాయ సాధన కోసం పోరాడేందుకు పార్లమెంట్ కు పోటీ చేస్తున్నానని అన్నారు.

పిటిసి, వనపర్తి

**CYBER CRIME:**

రాష్ట్ర వ్యాప్తంగా సైబర్ నేరాలను అరికట్టేందుకు 7 సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర సైబర్ భద్రతా బ్యూరో ఆధీనంలో వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, సిద్దిపేట్, ఖమ్మం, రామగుండం కమీషనరేట్ల పరిధిలో వీటిని ఏర్పాటు చేశారు. రాష్ట్ర స్థాయిలో హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఒక కేంద్రం పని చేస్తుంది. ఈ పోలీస్ స్టేషన్లకు డిసిపి హోదా అధికారి అధిపతిగా ఉంటారు. ఈ సైబర్ పోలీస్ స్టేషన్లు రాష్ట్ర వ్యాప్తంగా సైబర్ నేరాలను దర్యాప్తు చేసే వారికి సహకరిస్తాయి.

**PN**

**NAGARKURNOOL:**

వేసవి దృష్ట్యా నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో తాగునీటి లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని శాసనసభ్యుడు డాక్టర్ రాజేశ్ రెడ్డి ఆదేశించారు. తాడూర్ మండల పరిషధ్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నీటి సరఫరాపై పిర్యాధులు వస్తే సహించబోమని హెచ్చరించారు.

**PTC**

డీకే అరుణ

విభజన చట్టంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పేరును ప్రస్తావించకుండా ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు , మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డీకే అరుణ విమర్శించారు.
మహబూబ్నగర్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని షా ద్ న గర్ లో విలేకరులతో మాట్లాడుతూ.... ఉమ్మడి పాలమూరు జిల్లాలో బిజెపికి వస్తున్న విశేష స్పందన చూసి కాంగ్రెస్ పార్టీ అనవసరమైన ఆరోపణలు చేస్తున్నదని అన్నారు.

స్ట్రింగర్, మహబూబ్ నగర్

**BSF EXHIBITION:**
కొత్త ఢిల్లీలోని  BSF ప్రధాన కార్యాలయం అశ్వినిలో ఒక కళా ప్రదర్శన ఏర్పాటు అయింది. ఎల్లుండి వరకు దీనిని సందర్శించవచ్చు. సరిహద్దు భద్రతా దళానికి చెందిన 115 మంది సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు రూపొందించిన కళాత్మక వస్తువులు ప్రదర్శనలో ఉంచారు. చిత్ర లేఖనాలు, కలప, మొదలైన మాధ్యమాల్లో రూపొందించిన శిల్పాలు కనువిందు చేస్తున్నాయి.

**NSD**
నల్లగొండ
యువత డ్రగ్స్ కు, నిషేధిత  మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ మంచి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని నల్లగొండ జిల్లా ఎస్పీ చందనా దీప్తి పిలుపునిచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో వారు రూపొందించిన గంజాయి, కల్తీ కల్లుని నిర్మూలిద్దాం సమాజాన్ని కాపాడుదాం అనే పోస్టర్ ను ఎస్పీ ఆవిష్కరించారు.
పిటిసి, నల్లగొండ

**ALL INDIA RADIO: HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 3rd APRIL, 2024**
**SDP: HR** **PAGE NO: 01**

**<u>KISHAN:</u>** Union Minister and Telangana BJP President Kishan Reddy opined that the nation is resolute in its desire for Narendra Modi to serve as Prime Minister for the third term. Speaking during an election campaign in Musheerabad under Secunderabad Parliamentary constituency today, Kishan Reddy said Prime Minister Narendra Modi leadership is pivotal for future prosperity of our children. He highlighted significant strides under Modi's governance, noting substantial reduction in poverty rate by uplifting of millions from below poverty line. Reddy also underscored tangible benefits accruing to citizens through various government schemes. He said Narendra Modi's adept handling of COVID-19 pandemic has garnered global acclaim, ensuring robust medical infrastructure, applauding healthcare workers, and bolstering domestic vaccine production. Furthermore, Reddy credited Modi's resolute actions for quelling terrorism and for bringing stability to the region by revoking Article 370 in Jammu & Kashmir. PN 13